ప్రకాశం జిల్లా తేది:22.09.2022

**పోలీస్ ఐటీ కోర్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపిఎస్.,గారు.**

**అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సైబర్ నేరాలను చేదించాలి: జిల్లా ఎస్పీ గారు**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న ఐటీ కోర్ సెంటర్ లో ఈ రోజు జిల్లా ఎస్పీ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ సిబ్బంది పని తీరు, వారి విధులు గురించి ఆరా తీశారు. CCTNS, CDR, సైబర్ క్రైమ్ సంబంధించి నూతనంగా వచ్చిన అప్డేట్స్ మరియు అప్లికేషన్స్ పై సిబ్బందితో మాట్లాడి వారికి పలు మెళుకువలను తెలియచేసారు. అనంతరం ఐటీ కోర్ సెంటర్ లోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులలో దర్యాప్తుకు ఉపయోగపడే కీలక ఆధారం సాంకేతికత ద్వారా త్వరితగతిన అందించాలని, సాంకేతికత గురించి తగిన సూచనలు మరియు సలహాలను తెలియచేసారు.

ప్రతి పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన కేసుల యొక్క ఫైల్స్ ను పూర్తిగా CCTNS లో పొందుపరచాలని చేయాలని, పోలీస్ మీ సేవ కు సంబంధించిన పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్లను నిర్దిష్ట కాలవ్యవధిలో పంపించాలని, ప్రతి ఒక ఫైల్ ను e - ఆఫీస్ ద్వారా పంపించే విధంగా చూడాలని, ముఖ్యమైన కేసుల్లో సాంకేతికతను ఉపయోగించి కీలక ఆధారాలను అందించాలని, సోషల్ మీడియాకు సంబంధించిన విషయాలలో అప్రమత్తంగా ఉండాలని, రోజూ రోజుకు సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సాంకేతికతను ఉపయోగించి చేదించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ కి గురై ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి వారికి న్యాయం జరిగే విధంగా ఐటి కోర్ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సాంకేతికత పరిజ్ఞానమును ఎప్పడికప్పుడు అందిపుచ్చుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జిల్లా ఎస్పీ గారు అన్నారు.

ఈ తనిఖీలో ఎస్పీ గారి వెంట అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, ఐటి కోర్ ఎస్సై కె.అజయ్ కుమారు మరియు సిబ్బంది ఉన్నారు.







